తిరుపతి - చిత్తూరు


తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## సొంతూరులో
# నారావారి సంక్రాంతి సంబరాలు

**దొడ్డి గంగమ్మ, నాగాలమ్మలకు ప్రత్యేక పూజలు**

**నారా అమ్మణమ్మ కర్జూరనాయుడు, ఎన్టీఆర్‌లకు నివాళి**





చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, టిడిపిఅధినేత నారా చంద్రబాబు నాయుడు తన సొంతూరు నారా వారి పల్లిలో సంక్రాంతి సంబరాలను కుటుంబ సభ్యులతో కలసి సంతోషంగా జరుపు కున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం ముందుగా గ్రామదేవత దొడ్డి గంగమ్మను దర్శించుకుని, కులదైవం నాగాలమ్మకు ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అక్కడి నుండి తల్లిదండ్రులు నారా అమ్మణమ్మ, నారా కర్జూరనాయుడుల సమాధుల వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులతో, విఐపిలతో కలసి ఫోటోలు దిగారు. మధ్యాహ్నం భోజనం ముగించు కుని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నానిని పరామర్శిందుకు తిరుపతికి బయలుదేరి వెళ్ళారు.

## గోదాపరిణయోత్సవానికి గోదామాలలు

తిరుమల, జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:



మంగళవారం ఉదయం తిరుమలలో జరిగిన గోదాదేవి పరిణయోత్స వంకు గోవిందునికి మహా భక్తురాలైన గోదాదేవి ధరించిన మాలలనుఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అలంకరించారు. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలోని ఆండాళ్ గోదాదేవి చెంతనుండి దేవునికిప్రత్యేకంగా మాలలు అందాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్, చిన్నజీయర్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# వేటకొచ్చిన వెంకన్న...!

## స్వామి తరపున బాణాలు వేసిన అర్చకులు



తిరుమల, జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమలలో కనుమపండుగ సందర్భంగా గత స్మృతులను గుర్తుచేసుకుంటూ దేవ దేవుడు శ్రీనివాసుడు అడవిలో వేటకు వెళ్ళారు. మంగళవారం మధ్యాహ్నం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామివారు. శ్రీకృష్ణస్వామి వేర్వేరు పల్లకీలపై ఛత్రచామర మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పార్వేటమండపం వేంచేపుచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆస్థానం చేపట్టారు. పార్వేట మండపం అటవీప్రాంతంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన అడవిజంతువుల ప్రతిమలను ఈటెలతో వేటాడినట్లు అర్చకులు మూడుసార్లు ముందుకు వెళ్లి వెనక్కువచ్చి బాణాలు వేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆల య ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒ నందకిశోర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# పట్టీల కోసం యువత పట్లీలు .. ఉత్కంఠభరితంగా జల్లికట్టు



చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: పట్టీలను కైవసం చేసుకునేందుకు యువత పట్టీలు కొట్టారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా పశువుల పండుగను గ్రామీణ యువత ఉత్సహాంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆరేపల్లి రంగంపేట, పుల్లయ్యగారి పల్లిలో జల్లికట్టు సంబరాలను వైభవంగా నిర్వహించారు. జల్లికట్టుసంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగ రోజున ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు పూజలు జరిపించి వాటిలోనిఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమే లక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వహిస్తారు. తన ఎద్దు కొమ్ములకు పట్టీని కట్టి జనంలోకి వదలిపెడతారు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత్త_లను నిలువరించి పట్టీని సొంతం చేసుకునేందుకే పోరాటమే చేశారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ సంబరాలలో పలువురు యువకులు పట్టీలుకొట్టి గాయాలపాలయ్యారు.

## కమ్మనైన అనుభూతుల కనుమ: - మంత్రి రోజా



నగరి, జనవరి 16 ప్రభాతవార్త: కనుమ పండుగ ప్రజలకు కమ్మనైన అనుభూతులను నింపాలని మంత్రి రోజా అన్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె సంక్రాంతి, కనుమ పండుగలను జరుపుకున్నారు. కనుమ రోజున గోమాతకు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సంక్రాంతి పండుగ సంప్రదాయాలకు నెలవన్నారు. రైతుకు ప్రాధాన్యత ఇవ్వడానికి కనుమ పండుగన్నారు. గోమాత సకల దేవతలకు నిలయమన్నారు.

## కాణిపాకం గోశాలలో
# ఘనంగా కనుమ వేడుకలు



కాణిపాకం, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి పర్వదినాన్ని పుస్కరించుకుని కనుమ రోజు మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం గోశాలలో కనుమ వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర దేవా దాయ, ధర్మాదాయశాఖ, కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకల్లో మన సంస్కృతి-మన పండుగ కార్యక్రమంలో భాగంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం గోశాలలో వున్న పశువులకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పచ్చగడ్డిని, అరటిపండ్లు, బెల్లం, నానబెట్టిన బియాన్ని గోమాతలకు మేతగా అందించారు. అనంతరం గోమాతలను గోశాల నుండి మంగళవాయిద్యాల నడుమ ప్రధానఆలయంతో పాటు పరివార ఆలయాల మాడ వీధులచుట్టూఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలను అంద జేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓలు హరిమాధవరెడ్డి, ధనంజయ, సూపరెండె ంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, అర్చకులు, వేదపండితులు, ఉభయదారులు, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా సంక్రాంతి వేడుకలు

**న కనుమరోజున గోమాతలకు పూజలు**



నగరి, జనవరి 16 ప్రభాతవార్త: నగరి మండలంలో సోమవారం సంక్రాంతి వేడుకలు వైభవంగా జరిగాయి. పండుగను పుర స్కరించుకుని వీధులు రంగవల్లికలతో ముస్తాబయ్యాయి. పెద్దలు, పిల్లలు కొత్త దుస్తులతో కోలాహలంగా కనిపించారు. మహిళలు కొత్త కుండల్లో పొంగళ్లు పెట్టి సూర్యునికి నైవేద్యం పెట్టి సంక్రాంతిని జరుపుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లారు. మంగళవారం పశువుల పండుగనువైభవంగానిర్వహించుకున్నారు. కీళపట్టు చంద్రమౌళీశ్వర ఆలయంలో కనుమను పురస్కరించుకుని గోపూజ నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు. యువకులు వీధుల్లో ఉట్టికట్టి వాటిని కొడుతూ సంబరాలు చేసుకున్నారు.

**నాటు తుపాకీ కాల్పుల కేసులో**
# నలుగురు వేటగాళ్ళు అరెస్టు

బంగారుపాళ్యం, జనవరి 16 ప్రభాతవార్త: మండలంలోని ఎగువ కణతలచెరువు గ్రామంలో శుక్రవారం రాత్రి నాటు తుపాకీ పేల్చి ఒకరి మృతికి కారకులైన నలుగురు వేటగాళ్ళను అరెస్టు చేసినట్లు పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. వారితో పాటు మూడు నాటు తుపాకీలను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన బాబు కుమారుడు ఉమాపతి(22)ను వేటగాళ్ళు నాటు తుపాకీతో కాల్చడంతో మృతి చెందాడు. ఈ కేసులో ముద్దాయిలు ఎగువ కణతల చెరువకు చెందిన నాగరాజు(47), వెంకటేశులు(53), పాండియా(40), శేఖర్(47)లను అరెస్టు చేసినట్లు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. బాబుకు చెందిన పశువుల మందలోని ఓ ఎద్దు అడవిలో తప్పిపోయింది. ఆ ఎద్దును వెతకడానికి బాబు కుమారుడు ఉమాపతి, శరత్‌లు అడవిలో గాలింపు చేపట్టారు. అయితే ఎద్దు ఆచూకీ కన్పించలేదు. తప్పిపోయిన ఎద్దు అడవిలో ఆరుస్తున్నదని ఉమాపతికి ఫోను ద్వారా వెంకటేశులు తెలపగా ఎద్దు కోసం ఉమాపతి అతని సోదరుడు శరత్ అడవిలోకి వెళ్ళారు. అయితే తప్పిపోయిన ఎద్దు వారికి సైతం కన్పించలేదు. తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో నాగరాజు ముందు పోతున్న ఉమాపతిని అడవి జంతువుగా భావించి కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ఉమాపతి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు

# గొబ్బియాలతో అంగన్‌వాడి కార్యకర్తల నిరసన



గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త

గూడూరులో అంగన్‌వాడి కార్యకర్తలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 36వ రోజుకు చేరుకుంది. నాయకులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అంగన్‌వాడి కార్యకర్తలకు న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని డిమాండ్ చేసారు. అనంతరం శిభిరంలో గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి పాటలతో గొబ్బియ్యాలో సంక్షేమ పథకాలు అమలు కావాలి. గొబ్బియ్యాలో జీతాలు వెంటనే పెంచాలి జగనన్న, గొబ్బియ్యాలో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి, గొబ్బియ్యాలో.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అంటూ కనుమ సంక్రాంతి రోజున గొబ్బెమ్మల పాటతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి అధ్యక్షురాలు ఇంద్రావతి, కార్యదర్శి బిఎస్ ప్రభావతి, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, గూడూరు సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి సురేష్, మున్సిపల్ జిల్లా కార్యదర్శి బి. గోపినాథ్, బి. చంద్రయ్య, పి. పెంచల ప్రసాద్, సుబ్బయ్య, ఏ ప్రసాద్, గుర్రం రమణయ్య, సెక్టార్ లీడర్‌లు పెంచలమ్మ, మునికుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సింహా వాహానంపై శ్రీ దుర్గ అలంకరణలో ఎల్లమ్మ



చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: సత్యప్రమాణాలకు నెలవైకొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు శ్రీ దుర్గ అలంకరణలో సింహవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూల స్థాన ఎల్లమ్మ వారి సంక్రాంతి మహోత్సవాలను ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ సి.ఆర్.తిమ్మారెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి అమ్మవారు వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలకు విశేష అలంకరణలతో శ్రీదుర్గఅలంకరణలో సింహ వాహనంపై అధిష్టించి భక్తులకు దర్శనమిచ్చారు.

**-కన్నుల పండువగా మూలస్థాన ఎల్లమ్మ రథోత్సవం**


సంక్రాంతి మహోత్సవాలలో మంగళవారం ఉదయం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి రథోత్సవం కన్నులపండువగా జరిగింది. అమ్మవారు త్రిశూలధారిణియై రథంపై అధిష్టించి పట్టణ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి రథంపై ఉప్పు, మిరియాలను వెదజల్లి తమ మొక్కులు తీర్చుకున్నారు.

**-మహిషాసుర మర్ధినిగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ"**

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ మహిషారసుర మర్ధిని అలంకరణలో భూతవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శన మిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్సవ మూర్తిని ఆలయ అర్చకులు సూరిస్వామి విశేష అలంకరణ గావించి భూత వాహనంపై అధిష్టింపజేశారు. మేళతాళాలు, మంగళ వాయిధ్యాలు, బ్యాండు బాజాలు, కేరళ బృందం వాయిద్యాల నడుమ ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

# స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం

## ఎదురుసేవకు విశేష స్పందన



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్సవాల్లో మకర సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. మంగళవారం సోమాస్కందమూర్తి అయిన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవేరి జ్ఞానమ్మ అమ్మవార్ల గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు. సుమారు 21 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణంలో భక్తులు విశేష స ంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శుకబ్రహ్మాశ్రమం సమీపంలోని మున్సిపల్ ప్రధాన నీటి సరఫరా విభాగం వద్ద వేలాది మంది భక్తులు ఎదురుసేవలో పాల్గొన్నారు. అంతేకాక ఇదో మేళాలా మారింది. సాయంత్రం మూడు గంటల నుంచే గిరి ప్రదక్షిణకు వెళ్ళిన భక్తులు తిరిగి రావటం కనబడింది. పట్టణంలోని ప్రజలకు ఎలాంటి ఆహ్లాదం సమకూర్చే స్థలాలు లేదు కాబట్టి ఎదురుసేవను ఓ మేళాగా మలచుకున్నారు. సువర్ణముఖి నదిలోని ఇసుక తిన్నెల్లో పట్టణానికి చెందిన పురుషులు, స్రీలు కలసి సంబరాలు జరుపుకున్నారు. రక రకాలైన ఆటలు, పాటలతో ఆహ్లాదంగా గడిపారు.

**కోలాటాల్లో శాసనసభ్యుడు:**

గిరిప్రదక్షిణం సందర్భంగా ఆలయం నుంచి ఉత్సవాన్ని ప్రారంభించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ రామారావు ఎంతో ఉత్సాహంగా కోలాటాల బృందాలతో కోలాటమాడారు. పల్లె వాతావరణంలో పెరిగిన ఆయన సంప్రదాయ కళల పట్ల మక్కువ కల్గి ఉన్నారు. కోలాటాలుచెక్కభజనలు, తప్పెట్ల మోతతో దద్దరిల్లింది.

గిరి ప్రదక్షిణం సందర్భంగా కొండ కొనల్లో పలువురు అన్నదాన కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. వేయి లింగాల కోన వద్ద స్వయుభువు స్వామి ఏర్పాటు చేసిన గోశాలలో వందలాది కిలోల పెసల పప్పుతో తయారు చేసిన పాయసాన్ని పంపిణి చేసారు. వేడాం వద్ద పట్టణ ప్రముఖుడు తీగల కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు స్వామి అమ్మవార్లను మోసే బోయిలకు చక్కగా భోజనం ఏర్పాటు చేశారు. అలాగే సుమారు రెండు వేల మంది భక్తులకు కూడా సహాపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్ని భాను ప్రకాష్ పర్యవేక్షించారు. దర్వాజ వారి తోట వద్ద భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. స్వర్గీయ దర్వాజ రమేష్ వారి కుంటుంసభ్యులు సోదరులు అన్నదానంను పర్యవేక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటి నందు గొబ్బెమ్మను ప్రతిష్ఠించటం కనుమ పండుగ రోజు నిమజ్జనం చేయటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం రాత్రి సువర్ణముఖి నదిలో గొబ్బెమ్మను నిమజ్జనం జరిపారు. ఈ సంబరాలు మిన్నుముట్టాయి. మహిళలు గొబ్బి పాటలు పాడుతూ చూపరుల్ని ఇట్టే ఆకట్టుకున్నారు.

**ఎదురు సేవ:-**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన గిరిప్రదక్షణ శని వారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా శుక బ్రహ్మ శ్రమం సమీపంలోని పదహారుకాళ్ళమండపం వద్ద స్వామిఅమ్మవార్లను కొంత సేపు విడిది నిర్వహించారు. ఏడాదిలో రెండు సార్లు మాత్రమే కైలాసనాధుడు ఇక్కడకు వస్తారు కాబట్టి విశేషంగా హారతులిచ్చారు. తీర్థప్రసాదాలను అందించారు. కాగా పట్టణానికి చెందిన వేలాది మంది ఎదురుసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# శివపార్వతుల గ్రామోత్సవం

శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రాత్రి అంగరంగవైభవంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగులుగా తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి, ఉభయదారులు, స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు, బుల్లెట్ శ్యాం, మున్నారాయల, ప్రత్యేకాహ్వానితులు, ఇఓ కె.యస్ రామారావు, ఆలయ అధికారులు, సిబ్బంది వెంటరాగా ఉత్సవం భక్తుల ఆనందోత్సాహల మధ్య సాగింది. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉదయం నుంచి గిరిప్రదక్షిణలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఆలయానికి చేర్చి అలంకార మండపంలో అలంకరించి గ్రామోత్సవానికి సిద్దం చేశారు. మంగళవారం రాత్రి స్వామి అమ్మవార్ల గ్రామోత్సవానికి పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఈ ఉత్సవం ముందు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వెళుతుండగా ఆలయ ఇన్సెపెక్టర్స్ హరియాదవ్, నాగభూషణం, సుదర్శనం పర్యవేక్షించారు. చెన్నైకు చెందిన భక్తకన్నప్ప భక్త బృందం మహిళలు శంఖం పూరిస్తూ ఉత్సవాన్ని ముందుకు సాగించారు. ఉత్సవం నాలుగుమాడావీధుల్లో సాగింది. ఈ సారి ప్రత్యేకంగా కేరళ వాయిద్యాల పోలిన తమిళనాడుకు చెందిన బృందం వాయిద్యాలు ప్రత్యేకత చోటు చేసుకుంది. ఈ ఉత్సవంలో అతిధులతో పాటు నందమెడికల్స్ నిర్వాహాకులు నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను మళ్ళీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గుడిపాల, జనవరి 16 ప్రభాతవార్త:
రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నాయకులు పని చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందంరెడ్డిలు పిలుపునిచ్చారు. ఎంపిపి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గుడిపాలలో వైకాపా నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వైకాపాకు శ్రీరామరక్ష అన్నారు. విజయాందరెడ్డి విజయానికి ప్రతి నాయకులు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు అత్యధిక మెజార్టీ వచ్చేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంసి విజయానందరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు కచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, డిప్యుటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌ంరెడ్డి, వైకాపా నాయకులు రజనీకాంద్,



# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మోహన్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపిన తాతయ్య



చౌడేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త
విద్యాప్రదాత, ప్రముఖ సినీటుడుమంచుమోహన్‌బాబునుఆయన వీరాభిమాని చెక్కల తాత య్య కలుసుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యానికేతన్‌లో ఆయన్ను కలసి బోయకొండ గంగమ్మ చిత్రపటాన్నందించి శుభాకాంక్షలు తెలిపారు. మరో అభిమాని వేలూరు సుబ్రమణ్యం మోహన్‌బాబును కలసిన వారిలో వున్నారు.

## ముస్లింలతో ఆత్మీయ సమావేశం

చౌడేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త
ముస్లింలతో తేదేపామండలాధ్యక్షుడు గువ్వలరమేష్‌రెడ్డి(చిట్టి) ఆత్మీయ సమావేశం జరిగింది. మంగళవారం దుర్గసముద్రం పంచాయతీ దాదేపల్లిలో ముస్లింలను ఆయన కలుసుకొ న్నారు. ఎస్ఎమ్‌డి ఘనీ, హమీద్‌ఖాన్, బోయకొండ సుబ్రమణ్యం, పంచాయతీలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్‌గా షర్మిల నియామకంపై హర్షం

శాంతిపురం, జనవరి 16 ప్రభాతవార్త
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను నియమించడం పట్ల మాజీ డిసిసి కార్యదర్శి రామచంద్రప్ప హర్షం వ్యక్తం చేశారు. షర్మిల అధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ షర్మిల పార్టీని ముందుకు తీసుకెళ్తారన్నారు. కార్యక్రమంలో ఒబిసి విభాగం అధ్యక్షుడు మురుగన్ పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సివిఆర్‌ఎం విద్యార్థుల ప్రతిభ





వి.కోట, జనవరి 16 ప్రభాతవార్త
తిరుపతి ఎస్వీయు ప్రకటించిన డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక సివిఆర్‌ఎం డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కాలేజ్ ఛైర్మన్ గోపిరెడ్డి తెలిపారు. బికా ంలో మీనా 8.95పాయింట్లు, బిఎస్సీ (ఎంపిసి)లో బి.మీన 9.05, బిజెడ్‌సిలో నసీన 8.4పాయింట్లతో టాపర్లుగా నిలిచారన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అధ్యాపకులను ఛైర్మన్ అభినందించారు.

## కోలాహలంగా రంగవల్లుల పోటీలు



శాంతిపురం, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని బోయనపల్లిలో సంక్రాంతి సందర్భంగా కుప్పంలోని కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్ప త్రి ఛైర్మన్ డా॥ మంజునాథ్, డా॥ స్రవంతిల అధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. విజేతలకు బీరువా, రెండో స్థానంకు టేబుల్, మూడో బహుమతిగా కుర్చీలను బహుకరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి వేళ ముగ్గులతో సూపర్‌సిక్స్ పథకాల ప్రచారం

కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త
తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అధికారంలో వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలపై కుప్పంలో తెదేపా మహిళా విభాగం నేతలు వినూత్నంగా ప్రచారం చేశారు. కుప్పం మున్సిపల్ టిడిపి మహిళా అధ్యక్షురాలు శారదమ్మ, ప్రధాన కార్యదర్శి తిరుమగళ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్ సతీమణి త్రివేణిలు సూపర్ సిక్స్ పథకాలైన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇంటింటికీ కొళాయి నీరు తదితర పథకాలను ముగ్గుల రూపంలో వేసి అలరించారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

రామకుప్పం, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని పంద్యాలమడుగులో జరిగిన ఎన్టీఆర్ స్మారక క్రికెట్ టోర్నీ ముగిసింది. విజేతలుగా వి.కోట హరి ఎలెవెన్ జట్టుకు యాభైవేలు, రెండో బహుమతిని పంద్యాలమడుగు టైగర్స్ గెలుచుకున్నారు. కార్యక్ర మంలో నేతలు ఆనందరెడ్డి, విశ్వనాథ్, వెంకటాచల , కృష్ణనాయక్, నందారెడ్డి, మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

## జర్నలిస్టులు పారదర్శకంగా వ్యవహరించాలి

### -పూతలపట్టు టీడీపీ ఇన్‌చార్జి మురళీమోహన్

కాణిపాకం, జనవరి 16 ప్రభాతవార్త:
జర్నలిస్టులు కుల, మత రాజకీయాలకుఅతీతంగా పారదర్శకంగా వ్యవహరించి సమాజా భివృద్ధికి పాటు పడాలని పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ మురళీమోహన్ అన్నారు. మంగళ వారం కాణిపాకంలో ఐరాల, తవణంపల్లె మండ లాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్‌మీడియా ప్రతినిధులతోఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో జర్నలిస్టులే కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈకార్యక్ర మంలో కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, టీడీపీ నాయకులు మధుసూదన్ నాయుడు, శేషాద్రినాయుడు, హేమాద్రినాయుడు, నరసింహులు నాయుడులతో పాటు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 25న శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో పాలాభిషేకం



చిత్తూరురూరల్, జనవరి 17 ప్రభాతవార్త:
స్థానిక గిరింపేటలో వెలసిన శ్రీవల్లిదేవయాన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఈ నెల 25వ తేది తైపూసంనుపురస్కరించుకొని పాలాభిషేకం నిర్వహిస్తున్నట్లు కాళబైరవ ట్రస్ట్ ఛైర్మన్ వెంకటేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లా డుతూ అగస్త్రీశ్వర ఆలయం నుంచి 108 పాలకలశాలతో కావళ్లను ఊరేగింపు తీసుకెళ్లి చెంగల్‌రాయకొండపై వెలసిన శ్రీవల్లిదేవయాన సమేత సుబ్రమణ్యస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు పాలాభిషేకం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగస్త్రీశ్వరస్వామి ఆలయ ఛైర్మెన్ శివప్రసాద్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారుపాళ్యం మాజీ జమీందారు సుబ్బరామరాజ మృతి



బంగారుపాళ్యం, జనవరి 16 ప్రభాతవార్త:
బంగారుపాళ్యం మాజీ జమీందారు ముద్దు బంగారం సుబ్బరామరాజా (87) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందారు. జమిందారీ వంశానికి చెందిన సుబ్బరామరాజా మృతి చెందడం పట్ల మండల ప్రజలు ఆయన మృతదేహంను సందర్శించడానికి భారీగా తరలివచ్చారు. మండల ప్రజలకు సుబ్బరామరాజా సుపరిచతులు. రాజకీయంగా, ఆర్థికంగా పలువురికి ఆయన సేవలు అందించారు. ఈయన మేజర్ గ్రామ పంచాయతీ బంగారుపాళ్యంకు 1962 నుండి 1988 వరకు దాదాపు 26 సంవత్సరాలు సర్పంచ్‌గా సేవలు అందించారు. ఏకగ్రీవ సర్పంచ్‌గానే ఈయన కొనసాగారు. అలాగే టిర్కా డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గా ఆయన కొనసాగారు. అలాగే 1961 నుండి చిత్తూరులోని బిజెడ్ హైస్కూల్‌కు కరెస్పాండెంట్‌గా వున్నారు. స్వయంభూ శ్రీ మొగిలీశ్వరాలయంకు వంశపారంపర్య ధర్మకర్తగా ఆయన కొనసాగారు. మొగిలి ఘాట్‌లోని దొర చెరువు నిర్మాణానికి ఆయన ఆర్థిక సహాయం అందించారు. అలాగే బంగారుపాళ్యంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందజేశారు. ఈయన కుమారుడు ఎంబి విజయకుమార్ ప్రస్తుతం మొగిలి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా వున్నారు.

## నేడు ఉచిత ఎముకల సాంద్రత శిబిరం

కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త
కుప్పం కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో బుధవారం ఉచితంగా ఎముకల సాంద్రత శిబిరంను నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ఛైర్మన్ డా॥ మంజునాథ్ తెలిపారు. ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటలదాకా ఈశిబిరం జరుగుతుందన్నారు. ప్రజలకు ఉచితంగా ఎముకల పటిత్వ పరీక్షలు నిర్వహిసా_తమన్నారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 8090905900నెంబరును సంప్రదించాలని కోరారు

## బిసిల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### - రాష్ట్ర తెదేపా బిసి నేత వైద్యం శాంతారాం



కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త
బిసిల అభివృద్ధి తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర తెదేపా నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారాం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వసనాడు గొల్లపల్లి గ్రామంలో బిసి భరోసా బాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా అధికారంలో రాగానే బిసిలకు ప్రత్యేక చట్టం తేవడం జరుగుతుందన్నారు. వైకాపా పాలనలో బిసిలకు మొండిచేయి చూపించారన్నారు. ఆదరణ పథకాన్ని, కార్పోరేషన్ రుణాలను అటకెక్కించారన్నారు. త్వరలోనే జయహో బిసి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, వైద్యం కుటుంబీకులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్..ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



కుప్పంరూరల్, జనవరి 16 ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం భాగంగా ఐదులక్షల మేర ఉచిత వైద్య సేవలు అందిస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయుష్మాన్ కార్డులను మంగళవారం మున్సిపల్ పరిధి 24వార్డులో కౌన్సిలర్ సయ్యద్ అలీ ప్రజలకు పంపిణీ చేశారు. ఎవరైనా అనారోగ్యం పాలయితే ఆస్పత్రుల్లో ఈ కార్డు ద్వారా ఉచిత వైద్య సేవలు పొందవచ్చున్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ అలీంబాషా, చాను, కృష్ణ, పళని, నాసిర్, గృహ సారథులు పాల్గొన్నారు.

## జయహో బిసి సభను విజయవంతం చేయాలి

రామకుప్పం, జనవరి 16 ప్రభాతవార్త



రామకుప్పంలో ఈనెల 23న జరిగే జయహో బిసి సభను జయప్రదం చేయాలని తెదేపా రాష్ట్ర నేతలు పత్ర నారాయణ, జగన్నాథ ం కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ప్రచార రథం ప్రారంభించారు. వైకాపా పాలనలో బిసిలపై దాడులు పెరిగాయన్నారు. బిసిల ఐక్యత చాటేందుకు ప్రతి బిసి సభకు రావాలని కోరారు. కార్యక్రమంలో నేతలు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, సీతాపతి, టివి రవి, విశ్వనాథ్, వెంకటాచల ం, విజయకుమార్‌రెడ్డి, బాలరాజు, దయానంద్, సుబ్రి, మంజునాథ్, జ్ఞానశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా మండలంలోని మణీంద్రం గ్రామంలో తెదేపా కార్యకర్త మునెమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఈమె అంత్యక్రియలకు దేశం నేతలు పదివేల సాయం అందించారు. కార్యక్రమంలో నేతలు శ్రీరాములురెడ్డి, వెంకటరమణ, జ్ఞానశేఖర్‌రెడ్డి, మంజునాథరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఇంటింటా పండుగలా సంక్షేమం



కోట, జనవరి 16 ప్రభాతవార్త
రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటా పండుగలా సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తున్నారని రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రటరీ నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి స్థానిక గణేష్ ఆలయంలో వినోద్‌కుమార్‌రెడ్డి, బిందురెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను రైతుల ముంగిటకే తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

## దేశస్థాయిలో ఎన్‌బికెఆర్ కీర్తిప్రతిష్టలు

### - ఎన్‌బికెఆర్ డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట, జనవరి 16 ప్రభాతవార్త
దేశ స్థాయిలో ఎన్‌బికెఆర్ విద్యాసంస్థల కీర్తి వ్యాపించిందని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళా శాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి జయంతిని పురస్క రించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డివిద్యాసంస్థల్లో చదువుకున్నవిద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఉన్నతమైన రంగాల్లో ఉన్నారని గుర్తు చేశారు. కళాశాలను కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రగతి బాటలో తీసుకెళుతున్నారని చెప్పారు.

## 175 రకాల వంటకాలతో అల్లుడికి అరుదైన గౌరవం

నాయుడుపేట, జనవరి 16 ప్రభాతవార్త



పండుగలకు ఇంటి నిండా బంధువులు, కొత్త అల్లుళ్లతో కళకళలాడటం మనం ఎప్పుడూ చూస్తూనే ఉంటాం. పండగలకు కూతురు, అల్లుడు ఇంటికి రావడం ఆ ఇంట్లో సందడి నెలకొనడం మామూలే. అయితేనాయుడుపేట పట్టణానికి చెందిన కందనూరు విజయ్ కుమార్, భార్గవి దంపతుల అల్లుడు కూతురు శ్రీకర్, దీప్తి సంక్రాంతి పండక్కి వచ్చారు. ఐదారు రకాల వంటకాలు చేయడం చూస్తుంటాం. విజయ్‌కుమార్ తన ఇంటికి వచ్చిన తన అల్లుడు కూతురికి175రకాల వంటకాలు సిద్ధం చేసిఆశ్చర్యపరిచారు. ఈ విషయం నాయుడుపేటలోనే కాదు చుట్టుపక్కల ప్రాంతాల్లో తెలిసి పలువురు ఇది కదా మన సాంప్రదాయమంటూ అభిప్రాయపడుతున్నారు.

## మేరిగ మురళీకి రాజా అభినందన



కోట, జనవరి 16, ప్రభాతవార్త
ఎమ్మెల్సీ ప్రభుత్వవిప్, గూడూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మేరిగ మురళిధర్‌ను కోట మండలంకేశవరం గ్రామానికి చెందిన యువనాయకుడు మర్నిబోయిన రాజేంద్ర(రాజా) అభినందించారు. మంగళవారం గూడూరులోమురళిధర్ నివాసంలో రాజా కలిసి ఆయనను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఇద్దరు కొంతసేపు నియోజకవర్గ రాజకీయాలపై చర్చించుకున్నారు.

## 19న జరిగే రా కదలిరా సభను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త
ఈ నెల 19వ తేదిన వెంకటగిరిలో జరగనున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రా కదలిరా బహిరంగ సభకు ప్రజలు టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని గూడూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రా కదలిరా బహిరంగ సభ జన సమీకరణ పై నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 19వ తేది ఉదయం 10 గంటలకు వెంకటగిరిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రా కదలిరా బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. గూడూరు నియోజకవర్గం నుంచి 15 వేల మందిని సమీకరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు, వెంకటేశ్వర రెడ్డి, మట్టం శ్రావతి తదితరులు పాల్గొన్నారు.

## వైజెపి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫల సరుకులు పంపిణీ

గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త
వైజెపి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఫల సరుకులను పంపిణీ చేశారు. గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హోల్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఎల్.ఎస్. స్వామి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్టు అయినటువంటి డాక్టర్ సిఆర్ రెడ్డి పలసరుకుల పంపిణీ కార్యక్రమం ప్రతి నెల క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జోన్ ఛైర్మన్ మురళి, సీనియర్ సభ్యుడు ఆర్.వి. రావు, మాజీ అధ్యక్షుడు వేణు రెడ్డి, క్లబ్ సభ్యులు వెంకటరామిరెడ్డి, బండ్ల సుధాకర్, శివరాం, రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి గోపినాథ్ రెడ్డి, ఎస్‌కె బషీర్, శీనయ్య, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, మానసిక వికలాంగులకు వస్త్రాలు, బెడ్‌సీట్లు పంపిణీ

చిల్లకూరు, జనవరి 16, ప్రభాతవార్త




పేదవారి ఆశీర్వాదంలో ఉన్న సంతృప్తి కొన్ని కోట్లు సంపాదించినా దొరకదని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాఉడు, ఆయన సతీమణి శిరీష పేర్కొన్నారు. గూడూరు పట్టణం వాటర్ ట్యాంక్ ప్రాంతంలో ఉన్న శ్రీ సాయిరాం చారిటబుల్ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు, మానసిక వికలాంగులకు సంక్రాంతి సందర్భంగా వారి చేతులు మీదుగా నూతన వస్త్రాలను, బెడ్ షీట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, సభ్యులు బాబు, భాస్కర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు సుదీర్, రాజేష్, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామభక్త బృందం ఆధ్వర్యంలో అన్నదానం

వెంకటగిరి, జనవరి 16, ప్రభాతవార్త
పట్టణంలోని పద్మశాలి వీధిలో శ్రీరామభక్త బృందం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, సంస్థాన దిశలు వెలుగోటి రాం ప్రసాద్ యాచేంద్ర హాజరయ్యారు. ప్రతి సంవత్సరం శ్రీరామ భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆటంబాకం శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవం



కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త
కుప్పంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం శ్రీ గోదాదేవి కళ్యాణోత్స వంను కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి, అమ ్మవార్ల కు విశేషాలంకరణ చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్స వంను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు కలిసిన మాజీ సొసైటీ అధ్యక్షుడు శ్రీరాములు నాయుడు

బాలాయపల్లి, జనవరి 16, ప్రభాతవార్త
టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని గొల్లపల్లి సొసైటీ మాజీ అధ్య క్షులు ఆరికట్ల శ్రీరాములు నాయుడు కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబుని శాలువాతో సత్కరించి అందజేసి పుష్పగుచ్ఛాన్ని అందజేసారు. పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలని చంద్రబాబు నాయుడు నాయకులకు సూచించారు. మండలంలోని పలువురు నాయకులు బాబును కలిశారు.

## రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌చే కిడ్నీ వ్యాధితో భాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం



చిల్లకూరు, జనవరి 16, ప్రభాతవార్త
చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్డు ప్రాంతంలోని నక్కలవారి కండ్రిగలో నివాసముంటున్న పులకంటి జయమ్మ (46) అనే మహిళ గత మూడేళ్లుగా కిడ్ని వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమై ఉంది. పేదవారు కావడంతో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకోలేక జీవచ్ఛవంలా బ్రతుకుతున్న జయమ్మ కుటుంబ సభ్యులకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు, శిరీషలు వైద్య ఖర్చుల కోసం ఐదువేల రూపాయలను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిడ్ని వ్యాధితో బాధపడుతున్న జయమ్మను ఆదుకునేందుకు మా ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందజేసామని తెలిపారు. వీరితో పాటు ట్రస్ట్ అధ్యక్షులు పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పాలనలో సుఖ సంతోషాలతో ఉన్న ప్రజలు

### వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి



బాలాయపల్లి, జనవరి 16, ప్రభాతవార్త
సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. దక్కిలి మండలం డివడ్డిపల్లి గ్రామంలో సీతాలమ్మ అమ్మవారి ఆలయంలో రాం కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగులను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారని తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రకృతి సహకరించి విస్తారంగా వర్షాలు పడడంతో రైతులు ప్రజలు పంటలు సాగు చేసుకుని ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. సిఎం అందజేసే సంక్షేమ పథకాల వల్ల కూడా ప్రజలు సంతోషంగా జీవిస్తున్నట్లు తెలిపారు. మరల వైసిపి ప్రభుత్వాని గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఆయన వెంట మాజీ ఎంపిపి చెంచయ్య, వైసిపి నాయకులు శ్రీనివాసరెడ్డి, వేణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

